శుక్రవారం 07-6-2024

# ముందడుగు దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 357, పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com

# 233 మంది కొత్త ఎంపీలపై కేసులు

## 170 మందిపై రేప్, మర్డర్, హత్యాయత్నం కేసులు ■ మొత్తం 46 శాతం కొత్త ఎంపీలపై క్రిమినల్ కేసులు

**ముందడుగు జాతీయం:**

దేశంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 543 మంది ఎంపీలు ఎన్నికయ్యారు.. ఎన్నికైన ఎంపీల్లో సుమారు 46 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు తేలింది. అంటే దాదాపు 251 మంది ఎంపీలపై క్రిమినల్ కేసులు నమోదు అయి ఉన్నాయి. దీంట్లో 27 మంది దోషులుగా ఉన్నారు. ఈ విషయాన్ని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) సంస్థ తెలిపింది. దిగువ సభకు ఎన్నికైన అభ్యర్థుల్లో ఎక్కువ సంఖ్యలో క్రిమినల్ కేసులు ఉన్నవారు నమోదు కావడం ఇదే మొదటిసారి. 233 మంది ఎంపీలు తమపై కేసులు ఉన్నట్లు ప్రకటించారు. అయితే 2014లో 185 మంది, 2009లో 162 మంది, 2004లో 125 మంది తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు. 2009 నుంచి క్రిమినల్ కేసులు ఉన్న ఎంపీల సంఖ్య 55 శాతం పెరిగినట్లు ఏడీఆర్ డేటా పేర్కొన్నది.



ఈ ఏడాది గెలిచిన 251 మందిలో 170 మంది ఎంపీలపై తీవ్రమైన నేరం కేసులు ఉన్నాయి. రేప్, మర్డర్, హత్యాయత్నం, కిడ్నాప్, మహిళలపై నేరాలు ఉన్నట్లు ఏడీఆర్ తెలిపింది. 2019లో 159 ఎంపీలపై ఆ కేసులు ఉండేవి. 2009 నుంచి సీరియస్ క్రిమినల్ కేసులు ఉన్న ఎంపీల సంఖ్య 124 శాతం పెరిగినట్లు ఏడీఆర్ తన నివేదికలో తెలిపింది. 27 మంది ఎంపీలు తమపై ఉన్న క్రిమినల్ కేసుల నుంచి నిర్దోషులుగా తేలినట్లు ప్రకటించారు. ఐపీసీలోని సెక్షన్ 302 కింద మర్డర్ కేసు బుక్ అయినట్లు నలుగురు ఎంపీలు పేర్కొన్నారు. ఐపీసీలోని 307 సెక్షన్ కింద 27 హత్యాయత్నం కేసులు ఉన్నట్లు తెలిపారు.

మహిళలపై నేరాలకు పాల్పడిన వారు 15 మంది ఉన్నారు. ఇద్దరిపై ఐపీసీ 376 సెక్షన్ కింద రేప్ ఆరోపణలు ఉన్నాయి. నలుగురిపై కిడ్నాప్ కేసులు, విద్వేష ప్రసంగాలకు చెందిన 43 కేసులు ఉన్నట్లు ఏడీఆర్ తెలిపింది. 2024 ఎన్నికల్లో క్రిమినల్ కేసులు ఉన్న వారిలో నెగ్గిన శాతం 15.3 శాతంగా ఉన్నట్లు తెలుస్తోంది. తాజా ఎన్నికల్లో బీజేపీ 240 సీట్లను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. అతిపెద్ద పార్టీగా ఆవిర్భించిన ఆ పార్టీలో 94 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. 99 సీట్లు గెలిచిన కాంగ్రెస్‌లో 49 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఏడీఆర్ తెలిపింది. 37 సీట్లు గెలిచిన ఎస్పీలో 21 మందిపై క్రిమినల్ ఆరోపణలు ఉన్నాయి. తృణమూల్, డీఎంకే పార్టీల్లో 13 శాతం నేరస్థులు, టీడీపీలో 8 శాతం నేరస్థులు, శివసేనలో అయిదు శాతం క్రిమినల్ కేసులు ఉన్న నేతలు ఉన్నట్లు ఏడీఆర్ పేర్కొన్నది. బీజేపీకి చెందిన 63 మంది, కాంగ్రెస్‌కు చెందిన 32 మంది, ఎస్పీకి చెందిన 17 మందిపై సీరియస్ క్రిమినల్ కేసులు ఉన్నాయి.

# నితీష్ పార్టీ నుంచి బిజెపికి అప్పుడే డిమాండ్లు

- అగ్నిపథ్ స్కీమ్ సమీక్షించాలని వెల్లడి
- ఇంటర్వ్యూలో ఆ పార్టీ సీనియర్ నేత కేసీ త్యాగి

**ముందడుగు జాతీయం:**



కేంద్రంలో టిడిపి, జేడీయూ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటుచేయబోతున్న బిజెపి ప్రభుత్వానికి నితీశ్ పార్టీ నుంచి అప్పుడే డిమాండ్లు మొదలయ్యాయి. అగ్నిపథ్ స్కీమ్‌ను సమీక్షించాలని ఆ పార్టీ సీనియర్ నేత కేసీ త్యాగి ఓ టీవీ ఛానెల్‌కిచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అగ్నిపథ్ స్కీమ్ గురించి పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందని కేసీ త్యాగి అన్నారు. ఈ స్కీమ్‌ను చాలామంది వ్యతిరేకించారని, మిగతా 2లో

# ముగ్గురు బిజెపి ఎంపీలు టచ్‌లో ఉన్నారు

## సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు

**ముందడుగు పశ్చిమ బెంగాల్:**


బీజేపీ నుంచి గెలిచిన ముగ్గురు ఎంపీలు తమతో టచ్‌లో ఉన్నారని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేసింది. అయితే టీఎంసీ ఆరోపణలను బీజేపీ ఖండించింది. ఇది తప్పుడు ప్రచారమని విమర్శించింది. బెంగాల్‌లో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఏడు దశల్లో జరిగింది. ఈసారి మమతా బెనర్జీకి బీజేపీ షాక్ ఇస్తుందని అన్ని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. టీఎంసీ కంటే బీజేపీకి



ఎక్కువ సీట్లు వస్తాయని పేర్కొన్నాయి. లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తప్పని మిగతా 2లో

## రైతులను అగౌరవపరిచేలా మాట్లాడుతావా..!

వివరాలు 2లో




రైతులను అగౌరవపరిచేలా మాట్లాడుతావా..!

వివరాలు 2లో



## కొత్త ఎంపీల్లో 504 మంది మిలియనీర్లే

వివరాలు 3లో



## రకుల్ ప్రీత్ సింగ్ బ్యాక్ టు కెమెరా..

వివరాలు 4లో

ముందడుగు
శుక్రవారం, 07-6-2024, హైదరాబాద్

# నితీష్ పార్టీ నుంచి బిజెపికి అప్పుడే డిమాండ్లు

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల్లోనూ దాని ప్రభావం పడిందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వంతో తాము ఘర్షణ పడాలనుకుకోవడం లేదని పేర్కొంటూనే.. ఈ స్కీమ్‌ను తీసుకొచ్చినప్పుడే సాయుధ దళాలకు చెందిన కుటుంబాలు వ్యతిరేకించిన విషయాన్ని ప్రస్తావించారు. ఎన్నికల వేళ ఆయా కుటుంబాలు నిరసనలు తెలియజేశారని గుర్తు చేశారు. కాబట్టి దీనిపై చర్చించాల్సిన అవసరం ఉందని త్యాగి అన్నారు. దీంతో పాటు బిహార్‌కు ప్రత్యేక హోదా, దేశవ్యాప్త కులగణన వంటి అంశాలను తెరపైకి తెస్తోంది.

డిఫెన్స్ బిల్లును తగ్గించుకునేందుకు కేంద్రం 2022లో అగ్నిపథ్ స్కీమ్‌ను తీసుకొచ్చింది. ఈ స్కీమ్ అగ్నివీర్‌లుగా ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌కు ఎంపికైనవారు నాలుగేళ్లపాటు పనిచేయాల్సి ఉంటుంది. ఇందులో 25 శాతం మంది మాత్రమే మరో 15 ఏళ్లు పనిచేయడానికి అవకాశం లభిస్తుంది. ఈ స్కీమ్ తీసుకొచ్చినప్పుడు దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా బిహార్, ఉత్తర్‌ప్రదేశ్‌తో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఎన్నికల ముందు ఓ సందర్భంలో రాజ్‌నాథ్ సింగ్ కూడా అగ్నిపథ్ నియామక పథకంలో అవసరమైతే మార్పులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టంచేశారు. పథకంలో లోటుపాట్లుంటే సరిదిద్దుతామని వ్యాఖ్యానించారు.

# రైతులను అగౌరవపరిచేలా మాట్లాడుతావా..!


**కంగనను చెంపదెబ్బ కొట్టిన సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్! ● బాగానే ఉన్నానంటూ కంగన వీడియో విడుదల**

ముందడుగు చండీగఢ్

చండీగఢ్ విమానాశ్రయంలో సీఐఎస్ఎఫ్ మహిళా కానిస్టేబుల్ కుల్విందర్ కౌర్ బాలీవుడ్ నటి, లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించిన కంగనా రనౌత్ ఆమెను చెంపదెబ్బ కొట్టారు. ఈ షాకింగ్ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. గురువారం మధ్యాహ్నం ఢిల్లీకి బయల్దేరిన కంగన.. విమానం ఎక్కేందుకు చండీగఢ్ విమానాశ్రయంలో బోర్డింగ్ పాయింట్‌కు వెళ్తుండగా ఈ అనూహ్య ఘటన చోటుచేసుకుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సాగు చట్టాల్ని నిరసిస్తూ ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేపట్టిన రైతుల్ని అగౌరవపరిచేలా నటి చేసిన వ్యాఖ్యలే ఈ ఘటనకు కారణమై ఉండొచ్చని తెలుస్తోంది. కంగన ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో హిమాచల్ ప్రదేశ్‌లోని మండి సీటు నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే.

### నేను క్షేమంగానే ఉన్నాను

ఈ ఘటనపై కంగన స్పందించారు. తాను బాగానే ఉన్నట్లు పేర్కొంటూ ఓ వీడియోను విడుదల చేశారు. సెక్యూరిటీ చెకింగ్ వద్ద ఈ ఘటన జరిగినట్లు చెప్పారు. సెక్యూరిటీ చెకింగ్ పూర్తయి పాస్ కోసం వేచి చూస్తుండగా.. సెక్యూరిటీ మహిళా ఆఫీసర్ తన వైపు వచ్చి కొట్టడంతో పాటు తనను దూషించారన్నారు. ఇందుకిలా చేశావని అడగ్గా.. రైతులకు మద్దతుదారు అని ఆమె చెప్పినట్లు కంగన



తెలిపారు. తాను క్షేమంగానే ఉన్నానని.. కాకపోతే పంజాబ్‌లో ఉగ్రవాదం, హింసను ఎలా ఎదుర్కోవాలనే అంశంపైనే ఆందోళనగా ఉందన్నారు. మరోవైపు, దిల్లీ చేరుకున్న అనంతరం కంగన సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్, ఇతర సీనియర్ అధికారుల్ని కలిసి ఈ ఘటన గురించి వివరించారు. దీంతో దీనిపై దర్యాప్తు చేసేందుకు బృందాన్ని ఏర్పాటు చేసిన అధికారులు.. కుల్విందర్‌ను అదుపులోకి తీసుకొని ప్రశ్నించేందుకు సీఐఎస్ఎఫ్ కమాండెంట్ కార్యాలయానికి తరలించారు.

# ముగ్గురు బిజెపి ఎంపీలు టచ్‌లో ఉన్నారు

**సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు**

మొదటిపేజీ తరువాయి

తేలింది. సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ గత లోక్‌సభ ఎన్నికల కంటే ఈసారి మెరుగైన సీట్లు సాధించింది. 2019లో టీఎంసీ 22 సీట్లు గెలుచుకోగా ఈసారి 29 స్థానాల్లో విజయం సాధించింది. మరోవైపు బీజేపీ గతం కంటే దిగజారింది. 2019లో బీజేపీ 18 సీట్లు గెలుచుకోగా ఈసారి 12 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది.

# ఏపీలో భయానక వాతావరణం

**:వైఎస్ జగన్**



ముందడుగు

టీడీపీ నేతల దాడులతో ఏపీలో అత్యంత భయానక వాతావరణం నెలకొన్నదని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఏర్పాటు కాకముందే టీడీపీ ముఠాలు స్వైరవిహారం చేస్తున్నాయని గురువారం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఎకడికకడ గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల్లాంటి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని, వైసీపీ నాయకులు, కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. అధికార పార్టీ ఒత్తిళ్లతో పోలీసు వ్యవస్థ నిస్తేజంగా మారిపోయిందని, గవర్నర్ వెంటనే జోక్యం చేసుకొని పచ్చమూకల అరాచకాలను అడ్డుకోవాలని, విజ్ఞప్తి చేశారు. కాగా, ఏపీ ప్రభుత్వం మారుతున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర సీఎస్ జవహర్‌రెడ్డి సెలవుపై వెళ్లినట్లు సమాచారం.

# లోక్‌సభ ప్రతిపక్ష నేతగా రాహుల్..?

- అభిప్రాయం వ్యక్తం చేస్తున్న పలువురు నేతలు
- భారత్ జోడో యాత్రతో ఊపు తెచ్చారంటూ వ్యాఖ్యలు



ముందడుగు జాతీయం:

సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ 99 సీట్లు సంపాదించి.. ప్రతిపక్ష హోదా నిలబెట్టుకుంది. అయితే ఇప్పుడు ప్రతిపక్ష నేత ఎవరనేది చర్చ జరుగుతోంది. కొత్త ఈ పోస్టుకు రాహుల్ గాంధీ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఎన్నికలకు ముందు నుంచి భారత్ జోడో యాత్ర పేరుతో దేశమంతా చుట్టేశారు. ఇండియా కూటమికి ఇంతటి రిజల్ట్ రావడానికి రాహుల్‌నే కారణమని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాహుల్‌నే ప్రతిపక్ష నేతగా ఎన్నుకోవాలని డిమాండ్ జరుగుతోంది.

గతంలో కంటే కాంగ్రెస్ పార్టీ అధిక సీట్లు గెలుచుకొని పుంజుకోవటంలో రాహుల్ గాంధీ కీలక పాత్ర పోషించారని పలువురు నేతలు అభిప్రాయపడుతున్నారు. అందుకే రాహుల్ గాంధీనే లోక్ సభలో కాంగ్రెస్ లీడర్ ఆఫ్ అపోజిషన్‌గా ఉండాలని తమ అభిప్రాయం వెల్లడిస్తున్నారు. ఈ మేరకు తమిళనాడులోని విరుదునగర్ పార్లమెంట్ స్థానం నుంచి గెలుపొందిన మాణిక్యం ఠాగూర్ 'ఎక్స్' వేదికగా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ ఎంపీ వివేక్ తన్హా సైతం కూడా లోక్‌సభలో రాహుల్ గాంధీని కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షనేతగా ఎన్నుకుంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఈ విషయంపై కాంగ్రెస్ నేత కార్తి చిదంబరం కూడా స్పందించారు. తన వ్యక్తిగతంగా.. లోక్ సభలో కాంగ్రెస్ ప్రతిపక్షపార్టీ నేతగా రాహుల్ గాంధీ బాధ్యతలు తీసుకుంటే మంచిదని వెల్లడించారు. కాంగ్రెస్ గతం కంటే మెరుగైన స్థానాలు గెలవటంతో లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా ఉండాలనే చర్చ పార్టీ నేతల్లో జోరుగా సాగుతోంది. హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

# చిరంజీవి ఆశీర్వాదం తీసుకున్న పవన్

**తమ్ముడికి పూలదండ వేసిన చిరంజీవి**



ముందడుగు హైదరాబాద్:

జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తన సోదరుడు చిరంజీవిని హైదరాబాద్ లోని నివాసంలో కలిశారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా జనసేన పోటీ చేసిన అన్ని స్థానాలనూ కైవసం చేసుకుంది. ఈ క్రమంలో దిల్లీలో ఎన్డీయే కూటమి సమావేశాన్ని ముగించుకుని హైదరాబాద్ వచ్చిన పవన్‌కల్యాణ్ గురువారం మధ్యాహ్నం చిరంజీవి నివాసానికి వచ్చారు. మరోవైపు ఈ విజయోత్సవంలో భాగం అయ్యేందుకు మెగా కుటుంబ సభ్యులందరూ చిరు ఇంటికి చేరుకున్నారు. చిరు నివాసానికి వచ్చిన పవన్‌కు ఘన స్వాగతం లభించింది. తల్లి అంజనాదేవి పవన్, అన్నాలెజినోవా, అకీరాలకు గుమ్మడికాయతో దిష్టి తీయగా, పవన్ వదినలు నీరాజనాలు ఇస్తూ లోపలికి ఆహ్వానించారు. చిరంజీవి రాగానే నేరుగా ఆయన కాళ్లకు నమస్కారం చేయగా, పవన్ పైకి లేపి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. పైకి ఎగిరి మరీ చిరు పూలదండ వేయగా మెగా కుటుంబంలో సంతోషాలు వెల్లివెరిశాయి. ఈ సందర్భంగా 'కల్యాణ్‌బాబు హ్యాట్సాఫ్' అని రాసి ఉన్న కేక్‌ను కట్ చేసి పవన్ తన కుటుంబ సభ్యులకు తినిపించారు.

ముందడుగు
శుక్రవారం, 07-6-2024, హైదరాబాద్

# ఈఎంఐ రూపంలో లంచం స్వీకరిస్తున్న అధికారులు

■ ఇన్‌స్టాల్‌మెంట్లు చెల్లిస్తున్న బాధితులు

■ గుజరాత్ యాంటీ కరెప్షన్ బ్యూరో డీజీపీ వెల్లడి

ముందడుగు గుజరాత్:

లంచాలకు అలవాటు పడ్డ కొందరు అధికారులు బాధితులకు లంచం భారంగా మారుతుందని దయ చూపించి ఈఎంఐల రూపంలో లంచం స్వీకరిస్తున్నారట. ఈ విషయాన్ని సాక్షాత్తూ గుజరాత్ యాంటీ కరెప్షన్ బ్యూరో డీజీపీ షంషేర్ సింగ్ ఓ ఆంగ్ల మీడియా సంస్థకు వెల్లడించారు. చాలా మంది బాధితులు తొలి ఇన్‌స్టాల్‌మెంట్లు చెల్లించిన తర్వాత తమ వద్దకు వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ దృష్టికి వచ్చిన పలు కేసులను ఆయన వెల్లడించారు.




ఇటీవల ఒక సీఐడీ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ దొంగ సొత్తు స్వాధీనం కేసులో బాధితుడి వద్ద నుంచి రూ.50 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీనిని ఇన్‌స్టాల్ మెంట్లుగా విభజించి నెలకు రూ.10 వేలు చెల్లించాలని సూచించారు. ఈ నెల మొదట్లో గుజరాత్ నీటి సరఫరా విభాగం బోర్డులో ద్వితీయ శ్రేణి అధికారి ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.1.2 లక్షల లంచం డిమాండ్ చేశాడు. దానిని నెలకు రూ.30 వేలు చొప్పున మూడు ఇన్‌స్టాల్‌మెంట్లుగా చెల్లించాల్సిందిగా సూచించినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ ఏడాది మార్చిలో ఎస్‌జీఎస్‌టీ బోగస్ బిల్లింగ్ స్కామ్‌లో అధికారులు నిందితుడి నుంచి రూ.21 లక్షల లంచాన్ని డిమాండ్ చేశారు. దీనిని నెలకు రూ.2 లక్షల చొప్పున 10 వాయిదాలు.. రూ.లక్ష ఒక వాయిదాలో ఇవ్వాలని కోరారు. ఈ ఏడాది ఏప్రిల్ 4వ తేదీన సూరత్‌లోని ఒక ఉప సర్పంచ్, తాలుకా మెంబర్ గ్రామంలోని రైతుల నుంచి రూ.85 వేలు డిమాండ్ చేశారు. గ్రామీణుల ఆర్థిక పరిస్థితి చూసి.. ఆ మొత్తాన్ని మూడు ఈఎంఐలుగా చెల్లించాలని కోరారు. మరో కేసులో నాలుగు సైబర్ పోలీసులు రూ.10 లక్షల లంచాన్ని నాలుగు ఈఎంఐల్లో అడిగినట్లు ఏసీబీ డీజీపీ వెల్లడించారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో ఇటువంటి విధానాల్లో లంచాల స్వీకరించడం పెరిగిపోయిందని డీజీపీ తెలిపారు. ఈ బాధితుల్లో వివిధ కేసుల్లో నిందితులు ఉండటంతో వారు ఇతర అధికారులకు ఫిర్యాదు చేయలేకపోతున్నారని చెప్పారు.

# కొత్త ఎంపీల్లో 504 మంది మిలియనీర్లే

■ తెలుగు ఎంపీలే మొదటి రెండు స్థానాలు

■ మూడో స్థానంలో నవీన్ జిందాల్ రూ.1,241 కోట్లు

ముందడుగు జాతీయం:



2024 లోక్‌సభ ఎన్నికల్లో భారీ సంఖ్యలో ధనవంతులు ఎన్నికయ్యారు. 543 మంది కొత్త ఎంపీల్లో 504 మంది మిలియనీర్లు ఉన్నారు. అంటే 93 శాతం మంది సంపన్నులు ఉన్నారని 'ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం' (ఏడీఆర్) నివేదిక వెల్లడించింది. సంపదపరంగా మొదటి మూడు స్థానాల్లో ఉన్న ఎంపీల్లో ఇద్దరు తెలుగు రాష్ట్రాలకు చెందినవారే కావడం గమనార్హం. గుంటూరు నియోజకవర్గం నుంచి ఎన్నికైన తెదేపా నేత చంద్రశేఖర్ పెమ్మసాని ఆస్తుల విలువ రూ.5,705 కోట్లుగా ఉంది. తెలంగాణలోని చేవెళ్ల నుంచి పోటీ చేసి, విజయం సాధించిన భాజపా నేత కొండా విశ్వేశ్వరరెడ్డి తన ఆస్తుల మొత్తాన్ని రూ.4,568 కోట్లుగా పేర్కొన్నారు. మూడో స్థానంలో ఉన్న నవీన్ జిందాల్.. రూ.1,241 కోట్ల ఆస్తి ఉందని అఫిడవిట్‌లో ప్రకటించారు. ఆయన హరియాణాలోని కురుక్షేత్ర నుంచి గెలుపొందారు. 2019లో 475 మంది మిలియనీర్లు ఉండగా.. 2014లో ఆ సంఖ్య 443గా ఉంది. 2009 నుంచి మిలియనీర్ల సంఖ్య పెరుగుతూ వస్తోంది. అప్పుడు 58 శాతం (315) మంది సంపన్నులు ఎన్నికయ్యారు. భాజపా నుంచి గెలుపొందిన 240 మంది ఎంపీల్లో 227 మంది అంటే 95 శాతం మంది ఆస్తిపరులే. 99 మంది కాంగ్రెస్ ఎంపీల్లో 92 మందితో పాటు మిగతా పార్టీల్లో కూడా ఎన్నికైన అభ్యర్థుల్లో 90 శాతానికి పైగా ధనవంతులే ఉన్నారు. ఇక ఆప్(3), జేడీయూ(12), తెదేపా(16) నుంచి విజయం సాధించిన వారంతా మిలియనీర్లే కావడం గమనార్హం. ఏడీఆర్ గణాంకాల ప్రకారం.. 42శాతం మంది అభ్యర్థులకు రూ.10 కోట్లు లేదా అంతకుమించిన ఆస్తులున్నాయి. 19 శాతం మందికి రూ.5 నుంచి 10 కోట్ల మధ్య సంపద ఉంది. 32 శాతం మందికి రూ.కోటి నుంచి రూ.5 కోట్ల మధ్య, ఒక శాతం మందికి మాత్రం రూ.20 లక్షల లోపు ఆస్తులున్నాయి. అభ్యర్థుల ఆర్థిక నేపథ్యాల ఆధారంగా గెలుపు అవకాశాలను ఏడీఆర్ నివేదిక విశ్లేషించింది.

# బాక్స్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ విజేతగా పవర్ హిట్టర్స్

ముందడుగు హైదరాబాద్:

యశ్ జోషి నేతృత్వంలోని వైడిఐ ఈవెంట్స్ యొక్క బాక్స్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ మూడవ సీజన్ అత్తాపూర్‌లోని స్ట్రెయిట్ డ్రైవ్ లో ఆహ్లాదంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డాక్టర్ అజయ్ కుమార్ అగర్వాల్ హాజరై ప్రారంభించారు మరియు అమృత్ కుమార్ జైన్, అరుణ్ కుమార్ దకోటియా, వేద్ ప్రకాష్ జోషి మరియు ఇతరులు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు.



ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో 20 జట్లు పాల్గొన్నాయి, ఒక్కో జట్టు 7 ఓవర్ల మ్యాచ్‌కు 8 మంది ఆటగాళ్లను కలిగి ఉంది. ఫైనల్ మ్యాచ్ "పవర్ హిట్టర్స్" మరియు "పూర్ బాయ్స్" జట్ల మధ్య జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన పూర్ బాయ్స్ జట్టు 7 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 40 పరుగులు చేసింది. అనంతరం పవర్ హిట్టర్స్ జట్టు 6.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. తన అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనకు శంకర్ సింగ్ రాజ్‌పుత్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. పూర్ బాయ్స్ జట్టుకు చెందిన సూరజ్ బెస్ట్ బ్యాట్స్‌మెన్ మరియు మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్‌గా ఎంపికవ్వగా, పవర్ హిట్టర్స్ జట్టుకు చెందిన సాహిల్ బెస్ట్ బౌలర్ అవార్డును అందుకున్నారు. పవర్ హిట్టర్స్ జట్టు విజేతగా నిలవగా, పూర్ బాయ్స్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. బిసిపిఎల్ 2024 అద్భుతమైన విజయాన్ని సాధించింది, ఇందులో పాల్గొన్న జట్ల ప్రతిభ మరియు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుంది" అని వైడిఐ ఈవెంట్స్ వ్యవస్థాపకుడు మరియు డైరెక్టర్ యష్ జోషి అన్నారు.

# తెలంగాణలో బలోపేతమవుతున్న కేంబ్రిడ్జ్

ముందడుగు హైదరాబాద్:

కేంబ్రిడ్జ్ తన మొదటి కేంబ్రిడ్జ్ లెర్నింగ్ పార్టనర్ ని తెలంగాణలోని కరీంనగర్‌లో చేర్చుకోగా, ఇది ఈ ప్రాంతంలో ఐఈఎల్టీఎస్ కోచింగ్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. స్టూడెంట్ వీసా కన్సల్టేషన్ రంగం, ఐఈఎల్టీఎస్ కోచింగ్‌లో ప్రముఖ భాగస్వామి ఏడీ ఓవర్సీస్ సహకారంతో 1800 చ.అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ఇక్కడి 1000 మంది అభ్యాసకులకు ప్రయోజనాన్ని చేకూరుస్తుంది. ఐలెట్స్ విభాగంలో కేంబ్రిడ్జ్ తన విస్తృతమైన ప్రపంచ నైపుణ్యాన్ని ఉపయోగించుకుని, అంతర్జాతీయంగా



గుర్తింపు దక్కించుకున్న కంటెంట్, బెస్పోక్ ఎడ్యుకేషనల్ ప్రోగ్రామ్‌లు, వినూత్న బోధనా పద్ధతులు, అధునాతన డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, నిష్ణాతులైన శిక్షకులతో సమగ్ర శిక్షణ వనరులను అందిస్తుంది. కేంబ్రిడ్జ్ పార్టనర్ లెర్నింగ్ సెంటర్‌లు ఉన్నతమైననాణ్యత ఐఈఎల్టీఎస్ శిక్షణ సేవల కోసం ప్రయత్నించే విద్యార్థులకు ఒక ప్రధాన ఎంపికగా రూపొందించి, నెలకొల్పుతుంది. భాగస్వామ్యం గురించి ఇంగ్లీష్ సీనియర్ ఉపాధ్యక్షుడు అరుణాచలం తిన్నయం కృష్ణమూర్తి మాట్లాడుతూ, "విద్యావేత్తలు మరియు భాగస్వాములతో కలిసి, ఈ సుసంపన్నమైన ప్రయాణంలో వ్యక్తులకు మార్గనిర్దేశం చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. తెలంగాణ అంతటా అనేక మంది అభ్యాసకుల సామర్థ్యాన్ని వెలికితీయడం, వారి భాష అభివృద్ధికి మరియు భవిష్యత్తు అవకాశాలకు గణనీయమైన సహకారం అందించడమే మా లక్ష్యం అన్నారు.

ముందడుగు
శుక్రవారం, 07-6-2024, హైదరాబాద్

# అవినీతి అధికారులను వేటాడుతున్నారు..

- అక్రమార్కులను వదిలి పెట్టిన ఏసీబీ అధికారులు
- ఐదు నెలల్లో దాదాపు 50కి పైగా కేసులు
- ఏసీబీ పేరు వింటేనే వణుకుతున్న అక్రమార్కులు

**తెలంగాణలో అవినీతిపరులు, అక్రమంగా కోట్ల రూపాయలు కూడబెట్టిన అక్రమార్కులు ఇప్పుడు భయంతో వణికిపోతున్నారు. ఎందుకంటే ఒక్కొక్కరిని వేటాడుతోంది. అనుమానం వచ్చిన ప్రతి శాఖపై నిఘా పెడుతోంది. కొన్ని శాఖల్లో మారువేషంలో వెళుతూ అవినీతిపరుల ఆటకట్టిస్తున్నారు.. ఏసీబీ అనే మూడు అక్షరాల పేరు వింటే చాలు తప్పు చేసిన వారికి వణుకుపుడుతోంది..**

**ముందడుగు ప్రత్యేకం:**

తెలంగాణలో అవినీతి అధికారుల పై ఏసీబీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న అధికారులను వేటాడుతున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు పోగేసిన వారిని టార్గెట్ చేసుకుని ఏసీబీ ముందుకు సాగుతోంది. అవినీతికి పాల్పడుతున్న అధికారులను ట్రాప్ చేసి మరీ పట్టుకుంటోంది. ఐదు నెలల్లో దాదాపు 50కి మందికిపైగా అధికారులపై కేసులు ఫైల్ చేసింది. అక్రమాస్తుల కేసులో సీసీఎస్ ఏసీపీ ఉమాఖమహేశ్వరావుకు చిప్పకూడు తినిపించారు. ఫిర్యాదుదారుడు, నిందితుడు.. ఇద్దరి నుంచీ డబ్బు వసూలు చేయడంలో ఉమామహేశ్వరరావు మార్కే డిఫరెంట్. ల్యాండ్ సెటిల్మెంట్ కేసుల్లో ఉమామహేశ్వరరావు బాగా దండుకున్నట్టు గుర్తించారు విచారణకు ఉమామహేశ్వరరావు సహకరించడం లేదని ఏసీబీ అధికారులు చెపుతున్నారు.




## ఆఫీసుల్లో తనిఖీలు

గత జనవరిలో హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణను ఏసీబీ అధికారులు ట్రాప్ చేసి పట్టుకున్నారు. నాంపల్లి ఇరిగేషన్ కార్యాలయంలో దాడులు చేసి నలుగురు ఇరిగేషన్ అధికారులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా ఈఈ బన్సీలాల్‌తో పాటు ఇద్దరు ఏఈలు, సర్వేయర్‌ను ట్రాప్ చేశారు. నలుగురు ఇరిగేషన్ అధికారులను నాంపల్లి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. హైదరాబాద్ కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లోనూ ఏసీబీ అధికారులు తనిఖీలు చేశారు. ఓ కేసు విషయంలో 3లక్షలు లంచం తీసుకుంటూ సీఐ వీరస్వామి, ఎస్ఐ షఫీ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.

## ఆర్టీఏ కార్యాలయాలపై దాడులు

అవినీతి ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్న ఆర్టీఐ కార్యాలయాలపై ఏసీబీ నిఘా పెట్టింది. లారీ, టాక్సీ డ్రైవర్ల గెటపుల్లో ఆఫీసుల్లోకి ఎంట్రీ ఇచ్చి అక్రమార్కుల భరతం పడుతున్నారు. మహబూబాబాద్ ఆర్టీఏ ఆఫీస్‌లో పని చేస్తున్న ఐదుగురు ప్రైవేట్ ఏజెంట్లను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. హైదరాబాద్ పరిధిలోని ఖైరతాబాద్, మలక్‌పేట్, నాగోల్, అత్తాపూర్,బండ్లగూడ, మహబూబ్‌నగర్, సిద్దిపేట ఆర్టీఏ కార్యాలయాల్లో సోదాలు చేశారు. పలువురు బ్రోకర్లతో పాటు అవినీతి అధికారులను అదుపులో తీసుకుని విచారించారు. మహబూబ్ నగర్, నల్లగొండ ఆర్టీఏ కార్యాలయంపై ఏసీబీ దాడులు చేసింది.

### వణుకు పుట్టిస్తున్నారు

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో రూ. 25వేలు లంచం తీసుకుంటూ మహిళా ఎస్ఐ రాజ్యలక్ష్మి ఏసీబీ దొరికిపోయింది. కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో 20 వేలు లంచం తీసుకుంటూ హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఏసీబీకి చిక్కాడు. లంచం తీసుకుంటూ నల్గొండ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సోమేశ్వర్ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు దొరికాడు. ఇలా చెప్పకుంటూ పోతే ఆశాఖ, ఈశాఖ అనే తేడా లేకుండా ఏసీబీ అవినీతి అధికారుల భరతం పడుతున్నారు.



# భారీ వర్షానికి నగరం అతలాకుతలం

పలు ప్రాంతాల్లో దంచి కొట్టిన వర్షం

- రాష్ట్రవ్యాప్తంగా రాగల మూడు రోజులు వర్షాలు

**ముందడుగు తెలంగాణ:**

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం వర్షం దంచి కొట్టింది. ఉరుములు, మెరుపులతో ఈదురు గాలులు వీశాయి. భారీ వర్షానికి నగరమంతా అతలాకుతలమైంది. ముఖ్యంగా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఎస్ఆర్ నగర్, ఈఎస్ఐ, యూసఫ్‌గూడ, బోరబండ, పంజాగుట్ట, ఖైరతాబాద్, బషీర్‌బాగ్, కోఠి, అబిడ్స్, ముషీరాబాద్, చిక్కడపల్లి, ఫిలింనగర్, కవాడిగూడ తదితర ప్రాంతాల్లో కుండపోత వాన కురిసింది. కురిసిన భారీ వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. వర్షం ధాటికి రాహదారులన్నీ నీటమునిగాయి. వెంటనే అప్రమత్తమైన జీహెచ్ఎంసీ సిబ్బంది రోడ్లపై నిలిచిన వరద నీటిని తొలగించే చర్యలు చేపట్టారు. భారీ వర్షానికి వాహనదారుల, పాదచారులు ఇబ్బంది పడ్డారు.

తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు రాత్రికి కూడా నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. శుక్రవారం, శనివారం నగరంలో ఇదే మాదిరి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని, అవసరం ఉంటే తప్ప బయటకు రావద్దని హెచ్చరికలు జారీ చేసింది.

# చదువుకున్న పట్టభద్రుల సిత్రాలు

**బ్యాలెట్ పేపర్లపై ఇష్టమైన రాతలు • బయటపడిన పట్టభద్రుల పైశాచిక ఆనందం • ఎమ్మెల్సీ ఓట్లపై విస్తుపోయే విషయాలు**

**వరంగల్- ఖమ్మం- నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కౌంటింగ్‌లో డిగ్రీ, పిజీలు చేసిన విద్యావంతుల పలు సిత్రాలు బయటపడ్డాయి. ఇవి చూసిన అధికారులు ఆశ్చర్యపోతున్నారు.**

**ముందడుగు ప్రత్యేకం:**

వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో 52 మంది అభ్యర్థులు పోటీ పడిన సంగతి తెలిసిందే. కౌంటింగ్ సందర్భంగా బ్యాలెట్ పేపర్లు చూడగా పట్టభద్రుల పైశాచిక ఆనందం బయటపడింది. ఈ ఎన్నికల్లో గ్రాడ్యుయేటర్లు తమ అభిప్రాయాన్ని బ్యాలెట్ పేపర్లపై ఓటు రూపంలో తెలియజేయకుండా బొమ్మలు, రాతలు రూపంలో తెలియజేశారు. బ్యాలెట్ పేపర్లపై అంకెలకు బదులు గుర్తులు పెట్టడం, పార్టీల పేర్లు రాయడం, అభ్యర్థులపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ చిత్ర, విచిత్రమైన రాతలు, గుర్తులను చూసిన పోలింగ్ సిబ్బంది ఒక్కసారిగా అవాక్కయ్యారు.

## లవ్ యూ అంటూ రాసిన ఓటరు

పట్టభద్రులు అంటే ఓటుపై ఎంతో అవగాహన కలిగిన వాళ్లు అని అందరికీ తెలిసింది. సార్వత్రిక ఎన్నికల్లో చదువురాని ఓటర్లు సైతం తమ ఓటును సక్రమంగా వినియోగించుకుంటున్న సంగతి తెలిసిందే. కానీ పట్టభద్రులు మాత్రం అందుకు భిన్నంగా ఈ ఎమ్మెల్సీ ఉపఎన్నికల ఫలితాల్లో వ్యవహరించారు. పొరపాట్లు, చిత్ర, విచిత్రాలు ప్రదర్శించడంతో వేలాది ఓట్లు చెల్లకుండా పోయాయి. ఇక పోస్టల్ బ్యాలెట్‌పై ఒకటో ప్రాధాన్యత, రెండో ప్రాధాన్యత ఓట్లు కోసం అంకెలు వేయాల్సింది పోయి కొంతమంది Xగుర్తు పెట్టారు. మరోకరు అయితే ఏకంగా బ్యాలెట్ పేపర్‌ను కొట్టిపారేశారు. మరికొందరు అయితే జై కాంగ్రెస్ అని రాసి బాక్స్‌లో వేశారు. ఇంకొందరు అయితే జై కేసీఆర్ అని రాశారు. పలువురు అయితే ఐ లవ్ యూ, ఎమ్మెల్సీలుగా ఈ అభ్యర్థులు పనికిరారంటూ బ్యాలెట్ పేపర్‌పై రాసి తమ పైశాచిక ఆనందం ప్రదర్శించారు.

## ఫోన్ పే నంబర్ రాసిన ఓటరు

కొన్ని బ్యాలెట్ పేపర్లపై కొందరు లవ్ సింబల్స్ వేశారు. మరికొందరు అయితే ఫోన్ పే నెంబర్లు రాసి డబ్బులు పంపించాంటూ రిక్వెస్ట్ చేశారు. చాలా మంది అంకెలకు బదులు తమ సంతకాలు పెట్టారు. ఇలా వ్యవహరించడం పట్ల పోలింగ్ సిబ్బంది అసహనం వ్యక్తం చేస్తోంది. పట్టభద్రులు కూడా ఇలా వ్యవహరిస్తారా అన్న సందేహం వ్యక్తం చేస్తున్నారు. అక్షరం ముక్కరాని వారికి కాదు అవగాహన కల్పించాల్సింది వీళ్లకు అంటూ కొందరు సూచనలు చేస్తున్నారు.



ముందడుగు
శుక్రవారం, 07-6-2024, హైదరాబాద్



# రకుల్ ప్రీత్ సింగ్ బ్యాక్ టు కెమెరా..

## క్రేజీ సీక్వెల్ షూట్ షురూ

తెలుగులో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో సూపర్ హిట్ అందుకుంది రకుల్ ప్రీత్ సింగ్. జూనియర్ ఎన్టీఆర్, రాంచరణ్, మహేశ్ బాబు, రవితేజ, నాగార్జున లాంటి టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించి వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. రకుల్ ఈ ఏడాది ఫిబ్రవరిలో యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ జాకీభగ్నానీ (బాయ్ ఫ్రెండ్)తో వైవాహిక జీవితంలోకి అడుగు పెట్టిందని తెలిసిందే. కాగా పెండ్లి తర్వాత ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌తో మళ్లీ బిజీ అయిపోయినట్టు తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది.

దే దే ప్యార్ దే రకుల్ ప్రీత్ సింగ్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిందని తెలిసిందే. ఈ మూవీలో అజయ్ దేవ్‌గన్ ప్రియురాలిగా కనిపించింది రకుల్. అకివ్ అలీ డైరెక్ట్ చేసిన ఈ చిత్రం మంచి వసూళ్లు రాబట్టింది. కాగా ఈ మూవీకి సీక్వెల్ De De Pyar De 2 ఇప్పటికే లాక్ చేశారని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా సీక్వెల్ షూటింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. నేడు ముంబైలో షూటింగ్ షురూ అవగా.. రకుల్ ప్రీత్ సింగ్ షూట్‌లో జాయిన్ అయింది.

టీ సిరీస్ నిర్మిస్తున్న ఈ మూవీలో అజయ్‌దేవ్‌గన్‌తోపాటు అనిల్ కపూర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సీక్వెల్‌లో రకుల్ ప్రీత్ సింగ్ ఈ ఇద్దరు స్టార్ హీరోలతో రొమాన్స్ చేయబోతుందట. ఫస్ట్ పార్టులో 50స్‌లో ఉన్న వ్యక్తి 20స్‌లో ఉన్న అమ్మాయితో ప్రేమలో పడితే ఎలా ఉంటుందని చూపించగా.. సీక్వెల్‌లో డైరెక్టర్ ఎలాంటి స్టోరీ చూపించబోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది.

# తెలుగులో రీఎంట్రీకి రెడీ అవుతుందా?




2012లో 'నాఇష్టం' సినిమా తర్వాత నితేష్ దేశ్‌ముఖ్‌ని పెళ్లాడేసి, సినిమాలకు ఫుల్‌స్టాప్ పెట్టేసింది జెనీలియా. ఇద్దరు పిల్లలకు తల్లి అయినా కూడా జెనీలియాలోని ఆ అల్లరి హాసిని మాత్రం ఇంకా అలాగే ఉందని తన భర్తతో కలిసి ఆమె చేసే ఇన్‌స్టా రీల్స్ చెప్పకనే చెబుతుంటాయి. నితేష్, జెన్నీ కలిసి చేసే రీల్స్‌ని ఇష్టపడేవాళ్లు లక్షల్లో ఉంటారు. రీసెంట్‌గా భర్తతో కలిసి సొంతంగా చిత్ర నిర్మాణం కూడా మొదలు పెట్టిన జెనీలియా.. తన భర్త రితేష్‌తో కలిసి మరాఠీలో 'వేద్' అనే సినిమాలో నటించింది. తెలుగులో వచ్చిన 'మజిలీ'.. ఈ 'వేద్'కు మాతృక కావడం విశేషం. 'మజిలీ'లో సమంత పాత్రను 'వేద్'లో జెనీలియా చేసి, మరాఠీ ప్రేక్షకుల కితాబులందుకుంది.

ఇక అసలు విషయానికొస్తే, మంచి పాత్ర దొరికితే తెలుగులోనూ నటించడానికి రెడీ అని స్టేట్‌మెంట్ ఇచ్చేసింది జెనీలియా. అయితే.. తను తెలుగులో హీరోయిన్‌గా చేస్తుందా? లేక ప్రత్యేక పాత్రలు చేస్తుందా? అనేది తెలియాల్సివుంది. నిజానికి జెనీలియా కంటే సీనియర్లయిన త్రిష, నయనతార నేటికీ హీరోయిన్లుగా చలామణీ అవుతున్నారు. వీరిలో నయన్ కూడా ఇద్దరు పిల్లల తల్లే. అలాంటప్పుడు ఇప్పటికీ అందంగానే ఉన్నా జెనీలియా హీరోయిన్‌గా ఎందుకు చేయకూడదని ఆమె అభిమానులు అభిప్రాయపడుతున్నారు. చూద్దాం.. 'హాసిని' తెలుగు ఎంట్రీ ఎలా ఉంటుందో..

## మహేశ్‌బాబు, జక్కన్న ఎస్ఎస్ఎంబీ 29

# రిలీజయ్యేది అప్పుడేనట..!



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం ఎస్ఎస్ఎంబీ 29. బాహుబలి ఫ్రాంచైజీ, ఆర్ఆర్ఆర్ లాంటి గ్లోబల్ బ్లాక్ బస్టర్ హిట్స్‌ను తెరకెక్కించిన ఎస్ఎస్ రాజమౌళి డైరెక్ట్ చేస్తున్నాడు. గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా వస్తున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా ఇంటర్నేషనల్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈ మూవీలో హాలీవుడ్ స్టార్‌తో వివిధ భాషలకు చెందిన నటీనటులు కనిపించబోతున్నట్టు ఇప్పటివరకున్న టాక్. ఎస్ఎస్ఎంబీ కోసం జక్కన్న టీం రామోజీఫిలిం సిటీలో రూ.100 కోట్ల ఖర్చుతో భారీ సెట్ వేశారని ఇప్పటికే నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ మూవీలో ఎక్కువ భాగం అమెజాన్ ఫారెస్ట్‌లో షూట్ చేయబోతున్నారని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారనే దానిపై ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రాన్ని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని జక్కన్న టీం భావిస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ సినిమా కోసం ఇప్పటికే వర్కవుట్ మూడ్‌లోకి వెళ్లిపోయిన మహేశ్ బాబు ఇప్పటికే లాంగ్ హెయిర్‌తో స్టైలిష్ లుక్‌లోకి మేకోవర్ అయ్యాడని తెలిసిందే. ఈ చిత్రానికి లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.